సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 133 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 02-08-2026

### ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం..

# మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా

**ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ కీలకం**

ప్రధాని మోదీని తిడుతుంటే నా గుండె కదిలింది.. కన్నీళ్లొచ్చాయి : పవన్ కల్యాణ్

దేశాన్ని మోదీ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంస

చంద్రబాబు మార్గనిర్దేశంలో ఏపీ అగ్రగామి రాష్ట్రంగా మారుతుందని ధీమా

ప్రధాని మోదీని విమర్శించడం తనను బాధించిందని వ్యాఖ్య



ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని మిగతా 2లో

## అజిత్ దోబాల్ కు లోకమాన్య తిలక్ అవార్డు



● నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోబాల్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు.

● భారత విదేశాంగ విధానం, జాతీయ భద్రత అంశంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు.

నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోబాల్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. భారత విదేశాంగ విధానం, జాతీయ భద్రత అంశంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. మిగతా 2లో

## వాట్సాప్ అంకుల్స్ పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు: కేటీఆర్



❖ సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..?

❖ వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్ జీ ఓటర్లు

❖ సోషల్ మీడియా వల్లే జవాబుదారీతనం పెరిగిందన్న కేటీఆర్

వచ్చే ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్-జీ తరం ఓటర్లే కీలక పాత్ర పోషించబోతున్నారని మిగతా 2లో

## అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తెస్తాం



❈ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది.

❈ సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు.

❈ రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ మిగతా 2లో

### భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే..

# ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం

★ ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ

★ రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

★ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు

★ గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని

★ చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ

★ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ.. బొబ్బిలి వీణతో చంద్రబాబు సత్కారం

★ భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

★ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ**



రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు--ఉపాధి--అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు మిగతా 2లో

## ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు? అని జగన్ ఎక్కడా అనలేదు



⌘ టీడీపీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారన్న సజ్జల

⌘ చిన్నారి అడిగిన మాటలనే జగన్ ప్రస్తావించారని వెల్లడి

⌘ విమానాశ్రయం పనులు 80 శాతం వైసీపీ పాలనలోనే పూర్తయ్యాయన్న సజ్జల

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయంలో అధికార తెలుగుదేశం పార్టీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయం అంశంపై వైసీపీని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు.వైసీపీ అధినేత మిగతా 2లో

# ఈ సారి దాడి ఎప్పుడు చూడనిది

● అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై రెచ్చిపోయారు.

● ఈ వారాంతంలో ఇరాన్‌పై కనీవినీ ఎరుగని రీతిలో దాడులు చేస్తామని ప్రకటించారు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై రెచ్చిపోయారు. ఈ వారాంతంలో ఇరాన్‌పై కనీవినీ ఎరుగని రీతిలో దాడులు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌ని లొంగిపోయేలా చేసేలా అత్యంత కఠినమైన దాడులు చేయాలని సైన్యాన్ని హెచ్చరించినట్లు సమాచారం.పశ్చిమాసియా మిగతా 2లో

# కీవ్‌పై మిస్సైళ్ల దాడి.. భారీగా మృతులు

● ఉక్రెయిన్‌పై రష్యా బాలిస్టిక్ మిస్సైళ్లతో విరుచుకపడింది. గగనతలం మిస్సైళ్ల మోతతో దద్దరిల్లింది.

● శనివారం ఉదయం రష్యా.. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై బాలిస్టిక్ క్షిపణులతో జరిపిన దాడిలో కనీసం తొమ్మిదిమంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు.



ఉక్రెయిన్‌పై రష్యా బాలిస్టిక్ మిస్సైళ్లతో విరుచుకపడింది. గగనతలం మిస్సైళ్ల మోతతో దద్దరిల్లింది. శనివారం ఉదయం రష్యా.. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై బాలిస్టిక్ క్షిపణులతో మిగతా 2లో

## తెలంగాణ రైజింగ్.. కొత్త శిఖరాలకు రాష్ట్రం



▸▸ ఈ నెల 20 నుంచి.. సీఎం రేవంత్ విదేశీ పర్యటన!

▸▸ పెట్టుబడులు, ఉపాధితో వేగంగా అభివృద్ధి..

▸▸ తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, మిగతా 2లో

➤ ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం

➤ మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

➤ ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

➤ వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం

➤ అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది

➤ మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం

➤ 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం

➤ భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు

➤ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ

➤ రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ

### ఉత్తరాంధ్ర...

# ఇకపై ఉత్తమ ఆంధ్ర

**భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ**




భోగాపురం, ఆగస్టు 1: ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది మిగతా 2లో

## అర్థమైందా రాజా!'.. ఎర్ర బస్సు రాదన్న చోట ఎయిర్‌పోర్టు వచ్చింది



⌘ ఎర్ర బస్సు రాదన్న చోట విమానాశ్రయం నిర్మించామన్న లోకేశ్

⌘ ఉత్తరాంధ్ర ప్రజలను అవమానించిన వారికి గట్టి జవాబు అని వ్యాఖ్య

⌘ ప్రధాని మోదీ సహకారంతోనే ఏపీలో అభివృద్ధి పనులు అన్న మంత్రి

⌘ కొత్త విమానాశ్రయం ఏపీకి పవర్ ఇంజిన్‌గా మారుతుందన్న ధీమా

ఎర్ర బస్సు కూడా రాని చోటుకు ఎయిర్‌బస్ అవసరమా? అని ఎగతాళి చేసిన చోటే ఇప్పుడు విమానాశ్రయం మిగతా 2లో

# దెబ్బతిన్న పంటకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి సిపిఐ డిమాండ్...





**వెల్దుర్తి, ఆగస్టు 1 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని బోయినపల్లె, నర్సాపురం, రత్నపల్లి, మదాపురం, సూదేపల్లి గ్రామాల్లో శనివారం సీపీఐ నాయకుల బృందం పంట పొలాలను పరిశీలించింది. ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు లేకపోవడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ, వర్షాభావంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బృందాలతో పంట నష్టాన్ని అంచనా వేసి దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కర్నూలు జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు, వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ పర్యటనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబీ రసూల్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు, కృష్ణగిరి మండల కార్యదర్శి జే. రవిమోహన్, సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ, సీపీఐ రైతు సంఘం సీనియర్ నాయకులు డి. రాజు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, సీపీఐ మండల నాయకులు అనీలు, మాదన్న, బోయినపల్లె సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, రాముడు, నర్సాపురం నాయకులు ఆంజనేయులు, సీపీఐ రైతు సంఘం నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు దోమతెరలు, మస్కిటో కాయల్స్ పంపిణీ చేసిన డాక్టర్. శంకర్ శర్మ



**కల్లూరు, ఆగస్టు 01, (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలోని గాయత్రీ ఎస్టేట్ లో ఉన్న జై గురుదత్త పాలిక్లినిక్ లో డాక్టర్. శంకర్ శర్మ నిరుపేద మహిళలకు దోమతెరలు, మస్కిటో కాయల్స్ పంపిణీ చేశారు. ఆదరణ డే కేర్ సెంటర్ లో ఉంటున్న దాదాపు 50 మంది వృద్ధ మహిళలకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ఉంటాయని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. అపరిశుభ్రంగా ఉన్న చోటే దోమలు ఎక్కువగా ఉంటాయన్నారు. దోమతెరలు వాడి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. దోమల వల్ల ప్రాణాంతక మైన డెంగ్యూ వ్యాధి వస్తుందని అందువల్ల తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ పరిస్థితులు వస్తాయని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. వర్షాకాలంలో ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆదరణ డే కేర్ సెంటర్ నిర్వహకులు రంజిత్ పాల్గొన్నారు.

# ఇంటింటికీ పెన్షన్ పంపిణీ..

లబ్ధిదారులతో మమేకమైన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు బుధవారపేటలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్





**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 01, (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలోని బుధవారపేట ప్రాంతంలో శనివారం నిర్వహించిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి చేతికి పెన్షన్ నగదును అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పారదర్శకంగా, సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందికి సూచించారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# లారీ డ్రైవర్ నక్క హరి మృతికి నివాళులు





**డోన్ టౌన్, ఆగస్టు 01,(సీమ కిరణం న్యూస్):** మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ నక్క హరి (32) అనారోగ్యంతో మృతి చెందాడు.శనివారం విషయం తెలుసుకున్న ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్లు వెంకటేశ్వర్లు,మోహన్ రావు,నారాయణ, మద్దిలేటి,తిమ్మయ్య,చిన్న మద్దిలేటి తదితరులు మృతుని స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.హరి అతి చిన్న వయసులో అనారోగ్యానికి గురి అయి మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మృతునికి భార్య,3 సంవత్సరాలు,7 సంవత్సరాలు వయసు కలిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు వారు తెలిపారు.ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన డ్రైవర్లు,క్లీనర్ల నుండి సమకూరిన 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య లలితకు అందజేశారు.

# అభ్యసనా అభివృద్ధికి క్షేత్ర పర్యటనలు

హెచ్ఎం మహేశ్వర్ రెడ్డి



**ప్యాపిలి, ఆగస్టు 1 (సీమ కిరణం న్యూస్):** విద్యార్థుల్లో అనుభవపూర్వక అభ్యసనాన్ని పెంపొందించేందుకు క్షేత్ర పర్యటనలు ఎంతో ఉపయోగపడతాయని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కిందిగిరి ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న 'నో బ్యాగ్ డే' కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు క్షేత్ర పర్యటనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలచట్ల సమీపంలోని విండ్ పవర్ ప్రాజెక్ట్, బేతాపల్లి వద్ద ఉన్న సోలార్ పవర్ ప్రాజెక్ట్, కలచట్లలోని పట్టుపురుగుల పెంపక కేంద్రంలను విద్యార్థులు సందర్శించి వాటి పనితీరును తెలుసుకున్నారు. అనంతరం ప్యాపిలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్లను సందర్శించి ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పుస్తకాల ద్వారా నేర్చుకునే విద్యతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా పొందే జ్ఞానం విద్యార్థులకు చిరస్థాయిగా గుర్తుండిపోతుందని, అందుకే క్షేత్ర పర్యటనలు విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.




# చంద్రపల్లిలో ఘనంగా డోర్ టు డోర్ కార్యక్రమం



**ప్యాపిలి, ఆగస్టు 1 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలంలోని చంద్రపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల ఆశీర్వాదమే మా బలం" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ప్రజలకు మరింత చేరువవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ చేపట్టిందని, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.7,000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం సక్రమంగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ , పాల రామకృష్ణ, బోయ వెంకటరాముడు, బాల్‌రెడ్డి, రమణ, శేఖర్, రామయ్య, నరేష్, సందీప్, బెస్త చంద్ర, డీలర్ సుంకన్న, పాల జయరాములు, హరిజన శ్రీరాములు, కొండన్న, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పెంచిన పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, ఆగస్టు 01,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని 2వ వార్డులో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. "ప్రతి పెన్షన్ మీ భరోసా -- ప్రతి రూపాయి మీ అండ" అనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సలేంద్ర శ్రీనివాసులు , పట్టణ అధ్యక్షుడు టి. ఈ. రాఘవేంద్ర గౌడ్, , స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ప్రాజెక్ట్ పరిధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభం







**వెల్దుర్తి, ఆగస్టు 1 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాలను వెల్దుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వెల్దుర్తి--2, కృష్ణగిరి, కంబాలపాడు సెక్టార్లలో శనివారం ఘనంగా ప్రారంభించారు. మల్లెపల్లె, గోవర్ధనగిరి--1, 3, ఎరుకలచెరువు, కంబాలపాడు, ఆలంకొండ, కృష్ణగిరి తదితర గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి ప్రాజెక్టు సీడీపీఓ లూక్ మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, జననం నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పోషకాహారం అందించాలని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని, గర్భధారణ ప్రారంభం నుంచే సమతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని వివరించారు. ఈ కార్యక్రమాలను సూపర్‌వైజర్లు సరస్వతి, సునీత, సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, నాగమణి, శంషాబీ, రాజేశ్వరి, వెంకటేశ్వరమ్మ, సుశీల, సునీత, మేరీగోల్డ్, సుశీలమ్మ, వెంకటలక్ష్మి పాల్గొని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే ఏఎన్ఎం, మల్లెపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ హెల్పర్లు అరుణ, రేణుక, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బొమ్మిరెడ్డిపల్లిలో బిన్--బ్యాగ్ పద్ధతిపై అవగాహన కార్యక్రమం




**వెల్దుర్తి, ఆగస్టు 1 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా బిన్ బ్యాగ్ పద్ధతిలో చెత్త వేరు చేసే విధానంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్తను బిన్‌లో, పొడి చెత్తను బ్యాగ్‌లో వేర్వేరుగా వేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని అధికారులు సూచించారు. అదేవిధంగా, గ్రామ పంచాయతీ సేవలకు సంబంధించిన ఐవీఆర్ఎస్ (IVRS) కాల్స్ వచ్చినప్పుడు ప్రజలు స్పందించి తమ అభిప్రాయాలను తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, చంద్రశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీఓ రవి కిషోర్ , పంచాయతీ అభివృద్ధి అధికారులు (PDO\T) పాల్గొని ప్రజలకు పారిశుధ్యం, చెత్త వర్గీకరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం బిన్ బ్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.

# డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం



**డోన్ టౌన్, ఆగస్టు 01,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలం, దొరపల్లి గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన మరియు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమానికి పట్టణ సీఐ ఇంతియాజ్ భాష హాజరై మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం వ్యక్తి ఆరోగ్యం, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌ను విక్రయించడం, రవాణా చేయడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రతపై మాట్లాడుతూ, మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి వేధింపులు, గృహహింస లేదా ఇతర నేరాలకు గురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 100 మరియు 112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని, చిన్నారులకు సంబంధించిన సమస్యలు, బాలల రక్షణ కోసం 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) ను సంప్రదించాలని వివరించారు. మహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ రూపొందించిన శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తూ, ఆ యాప్‌ను ప్రతి మహిళ తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో (ఎస్ఓఎస్) సదుపాయం ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం చేరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత మరియు అత్యవసర సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.




# ఈ నెల 15 లోపు 'మై భారత్ పోర్టల్‌లో యువత తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 01, (సీమకిరణం న్యూస్) :** ఆగస్టు 15లోపు 'మై భారత్ పోర్టల్‌లో యువత తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో మై భారత్ పోర్టల్ నమోదుకు సంబంధించి జిల్లా సలహా మండలి సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధి మరియు దేశ నిర్మాణ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో 'మై భారత్' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల అర్హులైన యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన యువత తమ ఈ-మెయిల్ ఐడీ లేదా మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా సులభంగా పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్), కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు, యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలు, శిక్షణా కార్యక్రమాలపై సమాచారం ఉంటుందన్నారు. వికసిత్ భారత్, సేవా పఖ్వాడా, స్వచ్ఛ భారత్ వంటి జాతీయ కార్యక్రమాల్లో భాగస్వామ్యం ఉంటుందన్నారు. యూత్ పార్లమెంట్, నేషనల్ యూత్ ఫెస్టివల్ తదితర జాతీయ స్థాయి కార్యక్రమాలు, పోటీలు మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఆగస్టు 15 వరకు మాత్రమే నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున, అర్హులైన 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఎలాంటి ఆలస్యం చేయకుండా ' మై భారత్ ' పోర్టల్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అవకాశాలు మరియు ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారి ఐసయ్య, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, ఉపాధి కల్పనాధికారి దీప్తి, డి ఆర్ డి ఏ పిడి శ్రీధర్, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్ర బస్సు రాని చోటకు ఎయిర్ బస్సా అన్నవారికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సాకారమే సమాధానం

కూటమిలో మూడు పార్టీలు ఉండడంతోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేగవంతం

ఈ అభివృద్ధి కోసమే 2024 ఎన్నికల్లో తపనపడ్డాను

దేశం కోసం సెలవు తీసుకోకుండా కష్టపడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి గురించి ఇష్టానుసారం మాట్లాడడం బాధించింది

మూడవసారి ప్రధానిగా మోదీ దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకు వెళ్తున్నారు.

మోదీ గారికి వెనుక బలంగా నిలబడదాం

భోగాపురంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**భోగాపురం, ఆగస్టు 01, (సీమకిరణం న్యూస్):** '2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి కోసం నేను ఎందుకు తపనపడ్డానంటే దేశ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరం. ఎర్ర బస్సు రాని చోటకు ఎయిర్ పోర్ట్ కడతారంట అంటూ అభివృద్ధిని అపహాస్యం చేసి, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన నాయకులకు గట్టిగా సమాధానం చెప్పాలనే కూటమిలో కచ్చితంగా మూడు పార్టీలు ఉండాలని తపనపడ్డాను. 2024 తర్వాత రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు, పలు పరిశ్రమలు రావడానికి ఇది ఓ దారి చూపింది. భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటి అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం రావడానికి కారణం అయ్యింది' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. జాతి ఎవరికీ తల వంచదు.. ఈ గుండె దేనికి భయపడదు అని చాటి చెప్పిన మన్యం వీరుడు, మహనీయుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి పేరు పెట్టడం గర్వంగా ఉందన్నారు. భోగాపురంలో నిర్మించిన శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు. శనివారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది నూతన అధ్యాయం. ఈ రోజు రూ. 17,435 కోట్ల అభివృద్ధి పనులు మోదీ గారి చేతుల మీదుగా ప్రారంభం కావడం గొప్ప విషయం. ఈ పనులు వల్ల రోడ్ల అనుసంధానం మరింత పెరిగుతుంది. ఎనర్జీ సెక్టార్లలో పరిశ్రమలకు అనువైన ఇంధన సరఫరా జరిగి యువతకు మరింతగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఒక దేశం ఎప్పుడూ ప్రకటనలతో అభివృద్ధి చెందదు. మౌలిక సదుపాయాల కల్పన, సౌకర్యాలను మరింత విస్తృతం చేయడం ద్వారా దేశం ప్రగతి ప్రయాణంలో ముందుకు సాగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ గారి వికసిత్ భారత్, ఆత్మ నిర్భర భారత్ ప్రణాళికల్లో భారత్ ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే గొప్ప దార్శనికత ఉంది. కచ్చితంగా చరిత్ర మనం నిర్మించే కట్టడాలను కాదు ఆ కట్టడాలతో నిర్మించే భవిష్యత్ ను గుర్తు ఉంచుకుంటుంది.

## అభివృద్ధి బాటలు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖపట్నంలో రూ. 2 లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభం చేశారు. ఎన్టిపిసి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రూ. 50 వేల కోట్లతో అమరావతి పనులు, రాయలసీమ అభివృద్ధికి 13,400 కోట్ల రూపాయల ప్రాజెక్టులు రాష్ట్ర నిర్మాణానికి బలమైన పునాదులుగా నిలుస్తాయి. విశాఖలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ద్వారా ప్రజల ఆకాంక్షలు తీరనున్నాయి.

## దేశానికి నిస్వార్థంగా సేవ చేసిన వారిని గౌరవించాలి

పళ్ళున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు అంటారు.. రాజకీయాల్లోకి వచ్చాక నన్ను కూడా చాలామంది అనరాని మాటలు అన్నారు. ఎన్నో నిందలు పడ్డాను. అయితే భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఇష్టానుసారం కొందరు తూలనాడుతుంటే గుండె కదిలిపోయింది. భారతదేశం ఒకప్పుడు.. ఖజానా దగ్గర ఉన్న బంగారాన్ని విదేశాలకు తరలించి తాకట్టు పెట్టి, రోజువారీ కార్యకలాపాలు నిర్వర్తించే దుస్థితి ఉండేది. ఆ పరిస్థితి నుంచి ఈనాడు ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా మన దేశం రూపొందడంలో మూడోసారి ప్రధానిగా తన బాధ్యతలను ఎంతో నిబద్ధతగా నిర్వర్తిస్తున్న శ్రీ నరేంద్ర మోదీ గారిని అనరాని మాటలు అనడం బాధించింది. కన్నీళ్లు వచ్చాయి, బాధ పడ్డాను. దేశం కోసం నిస్వార్థంగా కష్టపడే వారికి ఇవా బహుమతులు అనిపించింది?

## ఒక్క రోజు సెలవు తీసుకోని ప్రధాని

పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా భారతదేశాన్ని ముందుకు నడిపిన వ్యక్తి మోదీ. కొత్త తరం మోదీ గారు పడిన తపన, శ్రమ తెలుసుకోవాలి. భారతదేశానికి విదేశీ పెట్టుబడులు బలంగా వస్తున్నాయి. విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో మన దగ్గర ఉన్నాయి. శత్రు దేశాలు మన అభివృద్ధిని చూసి ఈర్ష పడుతున్నాయి. ఒక పక్క దేశాన్ని ముందుకు నడిపిస్తూ, సరిహద్దుల వద్ద శత్రుదేశాలతో పోరాడాలి. అంతర్గత శత్రువులతోనూ పోరాటం చేయాలి. అలాంటి వ్యక్తికి మనం చేయాల్సింది ఏమైనా ఉంది అంటే- మేమంతా మీ వెనుక ఉన్నాం.. దేశం కోసం మీతో కలిసి నడుస్తాం అనే భరోసాను గౌరవ ప్రధానికి మనం కల్పించాలి. మీ మీద మాట పడితే యావత్ భారతదేశం మీద మాట పడినట్లే అనే బలం ఇవ్వాలి. నేను సభా వేదిక సాక్షిగా చెబుతున్న... భారతదేశంలో శ్రీ నరేంద్ర మోదీ గారికి సాటిగల నాయకుడు మరొకరు లేరు. రారు రాబోరు. 144 కోట్ల భారతీయుల ఆకాంక్షలను ఆశలను బలంగా ముందుకు తీసుకు వెళ్తుంటే, ఎన్నో సవాళ్ళను ఆయన చిరు మందహాసంతోనే స్వీకరిస్తున్నారు.. వాటిని పరిష్కరిస్తున్నారు.

## యువత దేశానికీ వనరు

25 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు ముఖ్యంగా నేను చెప్పేది ఒక్కటే. పిల్లలకు సరైన సంస్కారం, సంప్రదాయం నేర్పడం మన బాధ్యత. వారిని దేశానికి ఉపయోగపడే గొప్ప వనరులుగా మార్చాల్సిన ప్రాథమిక బాధ్యత మనపైనే ఉంది. ఉదయం గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి వీడియో చూశాను. ఆయనను ఇష్టానుసారం తిట్టిన, తూలనాడిన యువతను సైతం పెద్ద మనసుతో ఆయన క్షమించడం గొప్ప విషయం. ఆయన




స్వచ్ఛమైన మనసుకు వందనం. దేశాన్ని ముందుకు నడిపించడం అంటే రామకార్యం. హనుమంతుడు రామకార్యం నిమిత్తం లంకకు లంఘించినప్పుడు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొన్నాడు. అలాంటిది 144 కోట్ల మంది భారతీయులను ముందుకు నడిపించడం అంటే సాధారణ విషయం కాదు. అది మహాకార్యం. అలాంటి మోదీ గారికి మనం ఎం ఇవ్వగలం..? ఆయనకు బలమైన మన విధేయత ఇవ్వాలి. ఆయన వద్దు అనుకున్న రోజు అధికారం పోవాలి తప్ప, అప్పటివరకు మోదీ గారే దేశాన్ని ముందుండి నడిపించాలని కోరుకొంటున్నాను" అన్నారు.

# ఖరీఫ్ పంటల బీమా నమోదు గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, జూలై 31, (సీమకిరణం న్యూస్):** ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి పంట దిగుబడి ఆధారిత ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పంట మినహా మిగిలిన అన్ని నోటిఫై చేసిన ఖరీఫ్ పంటలకు పంటల బీమా నమోదు (ప్రీమియం చెల్లింపు) గడువు ఈరోజు జూలై 31తో ముగియాల్సి ఉండగా, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15 వరకు మరో 15 రోజులపాటు పొడిగించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పీఎం ఎఫ్ బి వై నోటిఫికేషన్ ప్రకారం వరి మినహా అన్ని పంటలకు జూలై 31 వరకు, వరి పంటకు ఆగస్టు 15 వరకు బీమా నమోదు గడువు నిర్ణయించబడగా, రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, బీమా సంస్థలతో విస్తృతంగా చర్చించి, వరి మినహా మిగిలిన అన్ని ఖరీఫ్ పంటలకు కూడా గడువును ఆగస్టు 15 వరకు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం, బీమా సంస్థలు సానుకూలంగా స్పందించి, పీఎం ఎఫ్ బి వై కింద నోటిఫై చేసిన వరి మినహా అన్ని ఖరీఫ్ పంటలకు పంటల బీమా నమోదు గడువును జూలై 31 నుంచి ఆగస్టు 15 వరకు పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం, ఇతర అనుకోని పరిస్థితుల వల్ల రైతులకు కలిగే పంట నష్టాలకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అందువల్ల రుణగ్రహీత, రుణేతర రైతులు అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పంటల బీమాలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాగు చేసిన ప్రతి ఎకరానికి పంటల బీమా నమోదు చేయించుకుని భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరిగినా రక్షణ పొందాలని సూచించారు. రైతులు సంబంధిత బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు (జూజలు), రైతు సేవా కేంద్రాలు,చీజఖ్రా మొబైల్ యాప్ ద్వారా స్వయంగా లేదా వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో ఆగస్టు 15లోగా పంటల బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశంలో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా, పోర్టల్‌పై చివరి రోజులలో ఏర్పడే రద్దీని నివారించేందుకు వీలైనంత త్వరగా పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.



# జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టండి

కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 01 (సీమకిరణం న్యూస్) :** జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో పాటు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో నియమించడం చట్టవిరుద్ధమని కలెక్టర్ స్పష్టం చేశారు. బాల కార్మిక నిర్మూలనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత ముమ్మరం చేయాలని, అవగాహన కార్యక్రమాలను ఇంకా విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అక్షరాస్యత పెంపుతో పాటు బాలల




హక్కుల పరిరక్షణకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇళ్లలో, వాణిజ్య సంస్థల్లో, పరిశ్రమల్లో బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని ప్రజలకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బాలకార్మికులు లేదా వెట్టి చాకిరీకి సంబంధించిన సమాచారం అందించేందుకు సంబంధిత శాఖల సంప్రదింపు నంబర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ వివరాలను సోషల్



మీడియా వేదికల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలు మరియు బాల కార్మికులుగా గుర్తించబడిన చిన్నారులను తక్షణమే ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు లేదా అనాథ శరణాలయాల్లో చేర్పించి వారికి విద్య, సంరక్షణ అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి హుస్సేన్ పీరా, కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, లెప్రసీ అధికారి డా.భాస్కర్ రాజు, ఎ.ఎ.ఎ చైర్మన్ జుబేదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు..

## నెలకు రూ.60 వేల సంపాదన. ఈ బిజినెస్‌లతో డబ్బే డబ్బు..



వ్యాపారం చేయాలంటే లక్షలు అక్కర్లేదు. కేవలం రూ.50 వేలు ఉంటే చాలు.. మంచి వ్యాపారం స్టార్ట్ చేసి నెలకు రూ.50 వేల వరకు పొందవచ్చు. తక్కువ బడ్జెట్‌లో స్టార్ట్ చేయగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. వాటిల్లో 5 వ్యాపారాల గురించి తెలుసుకుందాం. వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్డ్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

### ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

### ప్రింటింగ్, జిరాక్స్

జిరాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

### నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు. నెలకు రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. వస్తువుల కొనుగోలు కోసం రూ.35 వేలు, ప్యాకింగ్‌కు రూ.10 వేలు, బ్రాండింగ్‌కు రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

### సోషల్ మీడియా మేనేజ్‌మెంట్

సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ ఏజెన్సీ స్టార్ట్ చేసి డబ్బులు సంపాదించవచ్చు. పోస్టులు, రీల్స్, పోస్టర్ డిజైన్, అడ్వర్టైజింగ్ క్యాంపెయిన్స్, ౕశీబుబఎవ థంబ్‌నెయిల్ డిజైన్ వంటివి చేసి ఆదాయం పొందవచ్చు.

# పీఎం కిసాన్ లబ్దిదారులకు కేంద్రం అలర్ట్..

## ఈ మూడు పనులు వెంటనే చేయకపోతే డబ్బులు కట్..



పీఎం కిసాన్ కింద సాయం పొందుతున్నారా..? అయితే కేంద్రం 24వ విడత నగదు జమ చేయడంపై దృష్టి పెట్టింది. ఈ నగదు అందుకోవాలంటే ముఖ్యంగా మూడు పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే మీరు పీఎం కిసాన్ సాయం పొందలేరు. అవేంటి అంటే.. కేంద్ర ప్రభుత్వం జూన్‌లో 23వ విడత పీఎం కిసాన్ నిధులను జమ చేసిన విషయం తెలిసిందే. లబ్దిదారుల అకౌంట్లో ఇప్పటికే ఇవి జమ అవ్వగా.. ఆ సొమ్మును బ్యాంక్ నుంచి విత్ డ్రా కూడా చేసుకున్నారు. అయితే 24వ విడత డబ్బులు అకౌంట్లో ఎప్పుడు పడతాయనే విషయంపై చర్చ జరుగుతోంది. అయితే ఎట్టకేలకు దీనిపై క్లారిటీ వచ్చింది. నవంబర్-డిసెంబర్ మధ్య తర్వాతి విడత నగదు రైతుల అకౌంట్లలో జమ అయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఇటీవల కేంద్రం ఈ పథకాన్ని 2031 వరకు పొడిగించగా.. ఇందుకు నిధులు కూడా కేటాయించింది. దీంతో రైతులు ఎప్పటిలాగే ప్రయోజనం పొందనున్నారు. అయితే 24వ విడత నగదు పొందాలంటే ఖచ్చితంగా మూడు పనులు పూర్తి చేయాలని కేంద్రం చెబుతోంది. 24వ విడత పీఎం కిసాన్ నగదును ఎలాంటి సమస్యలు లేకుండా పొందాలంటే ముఖ్యంగా మూడు పనులు పూర్తి చేయాలి. అందులో ఒకటి ఈకేవైసీ పూర్తి చేయడం. పీఎం కిసాన్ కింద లబ్ది పొందాలంటే క్రమం తప్పకుండా ఈకేవైసీ పూర్తి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. నిజమైన లబ్దిదారులకు సహాయం అందుతుందా..? లేదా? అనేది గుర్తించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పీఎం కిసాన్ పథకంలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుండా పారదర్శకంగా అమలు చేసేందుకు కేవైసీ ప్రక్రియను తీసుకొచ్చింది. లబ్దిదారులు పీఎం కిసాన్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సులువుగా కేవైసీ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. మీ ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేస్తే కేవైసీ ప్రక్రియ పూర్తవుతుంది. ఇక పీఎం కిసాన్ మొబైల్ యాప్ ద్వారా కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఇక కామన్ సర్వీసెస్ సెంటర్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో కేవైసీ ప్రక్రియ పూర్తి చేసే వెసులుబాటు కూడా ఉంది. ఇక రెండో విషయం చూస్తే.. ప్రభుత్వ పోర్టల్‌లో మీరు పంట సాగు చేస్తున్నట్లు నమోదై ఉండాలి. ఒకవేళ పోర్టల్‌లో పంట సాగు చేయడం లేదని స్టేటస్ కనిపిస్తే పీఎం కిసాన్ సాయం నిలిచిపోవచ్చు. దీంతో మీ పంటను నమోదు చేసుకోవడం చాలా ముఖ్యం. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ఎమ్మార్వో లేదా వ్యవసాయ అధికారిని సంప్రదించాలి. ఇక బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ కార్డును అనుసంధానం చేయాలి. డీబీటీ ద్వారా నగదు పొందేందుకు ఈ ప్రాసెస్ ఉపయోగపడుతుంది. పీఎం కిసాన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు ఈ మూడు పనులు పూర్తి చేశారా లేదా అనే స్టేటస్ తెలుసుకోవచ్చు.

# అబ్బ.. దిగొస్తున్న వెండి కొండ..

## భారీగా ధరలు పతనం.. ఇప్పుడు కొనాలా వద్దా




ఒకప్పుడు ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకిన వెండి ధరలు ఇప్పుడు ఎందుకు పడిపోతున్నాయి? చమురు ధరలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు, డాలర్ బలపడటం వెండి మార్కెట్‌పై ఎలా ప్రభావం చూపుతున్నాయి? ప్రస్తుతం వెండి కొనుగోలు చేయడం సరైన సమయమేనా? భవిష్యత్తులో ధరలు మళ్లీ పెరిగే అవకాశాలు.. తదితర అంశాలపై ఈ కథనంలో తెలుసుకోండి.. వెండి ధరలు ఒక్కసారిగా ఎందుకు పడిపోతున్నాయి? ఒకప్పుడు భారీగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకిన వెండి.. ఇప్పుడు మళ్లీ ఒత్తిడిలోకి రావడానికి కారణం ఏంటి? చమురు ధరలు, అమెరికా డాలర్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లకు వెండి ధరలకు సంబంధం ఏంటి? ప్రస్తుతం వెండి ధర తగ్గుతున్నా.. భవిష్యత్తులో మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయా? అసలు వెండి మార్కెట్‌లో ఏం జరుగుతోంది? ఇప్పుడు డీటైల్‌గా ఈ కథనంలో తెలుసుకుందాం.. ఈ ఏడాది ఇప్పటివరకు వెండి ధర దాదాపు 23 శాతం తగ్గింది. ఒక్క జూన్ నెలలోనే సుమారు 22 శాతం పడిపోయింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ వెండి ధర దాదాపు 58 డాలర్ల దగ్గర ఉంది. అయితే గత ఏడాదితో పోలిస్తే వెండి ధర ఇప్పటికీ 50 శాతానికి పైగా ఎక్కువగానే ఉంది. కానీ జనవరి చివర్లో ఒక ఔన్స్‌కు 121 డాలర్ల వరకు చేరిన వెండి ధర.. అక్కడి నుంచి భారీగా తగ్గింది. భారత్‌లో ప్రస్తుతం వెండి ధర కేజీ సుమారు 2 లక్షల 20 వేల రూపాయల దగ్గర ఉంది. అయితే అంతర్జాతీయ ధరలకు, మన దేశంలో ఉండే ధరలకు పూర్తిగా ఒకే విధంగా ఉండదు. దిగుమతి సుంకాలు, దిగుమతులపై ఉన్న పరిమితులు, దేశీయ మార్కెట్‌లో మారిన నిబంధనలు కూడా వెండి ధరపై ప్రభావం చూపుతాయి. వెండి ధర తగ్గడానికి ప్రధాన కారణాల్లో చమురు ధరలు కూడా ఒకటి....

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com